సిరిసిల్ల టౌన్: పోచమ్మ ఆలయంలో బోనంతో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

# వైభవంగా బోనాల వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జూలై 21 (నమస్తే తెలంగాణ)/ సిరిసిల్ల టౌన్: ఆషాఢ మాసం సందర్భంగా పోచమ్మ బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొంటున్నారు. నెత్తిన బోనం ఎత్తుకుని మహిళలు, సిగాలు ఊగుతూ సివసత్తులు, పోతరాజుల విన్యాసాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలు, గొర్రెలను బలిచ్చే దృశ్యాలు ఆకట్టుకున్నాయి. ఆదివారం జిల్లా కేంద్రమైన సిరిసిల్లతోపాటు వేములవాడ, గంభీరావుపేట, ఇల్లంతకుంట తదితర మండలాల్లో సంప్రదాయ పండుగైన బోనాల జాతరను ప్రజలు వైభవంగా నిర్వహించారు. ఏ వార్డులో చూసినా బోనాల ఊరేగింపులే కనువిందు చేశాయి. మహిళలు ఇంటికో బోనంతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ లావణ్య హాజరయ్యారు. పోచమ్మ వీధిలోని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. విద్యానగర్ నుంచి పోచమ్మ ఆలయం వరకు భారీ ఊరేగింపుతో వెళ్లి అమ్మవారికి బోనం సమర్పించారు. పోతరాజులు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. నెహ్రూనగర్‌లోని కనకదుర్గ అంబభవానీ ఆలయ కమిటీ అధ్యక్షుడు చిలుక నారాయణ ఆధ్వర్యంలో మహంకాళీ అమ్మవారికి ఆ వార్డు ప్రజలంతా కలిసి బోనాలు సమర్పించారు.

### గంభీరావుపేటలో మహంకాళీ బోనాలు

గంభీరావుపేట, జూలై 21: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఆదివారం మహంకాళీ అమ్మవారికి ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు. మండల కేంద్రంలో అమ్మవారికి విశ్వబ్రాహ్మణ సంఘం, పద్మశాలీ, ఆర్య వైశ్య సంఘ మహిళలు డప్పుచప్పుళ్ల మధ్య బోనాలతో ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

### తంగళపల్లిలో పోచమ్మ బోనాలు

సిరిసిల్ల రూరల్, జూలై 21: తంగళపల్లి మండల కేంద్రంలోని ఇందిరమ్మ నగర్‌లో పోచమ్మ బోనాల పండుగను జరుపుకొన్నారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఇంటింటా బోనాలు తీసి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. సల్లంగ సూడు పోచమ్మ తల్లి.. అంటూ అమ్మవారికి బోనాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

గంభీరావుపేట: నెత్తిన బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి వెళ్తున్న మహిళలు

## 'రైతు బీమా'కు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జూలై 21: అర్హులైన రైతులు రైతుబీమా-2024 కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వడ్డెపల్లి భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 28జూన్ 2024వరకు పట్టాపాస్ బుక్ ఉండి 18నుంచి 59 సంవత్సరాల వయసు గల రైతులు వచ్చే నెల ఆగస్టు 5లోగా ఏఈవోలను సంప్రదించాలని సూచించారు. ఏఈవో సమక్షంలోనే నమోదు పత్రంపై బీమా పొందే రైతు స్వయంగా వేలిముద్ర లేదా సంతకం చేయాల్సి ఉంటుందన్నారు. గతంలో బీమా కలిగిన రైతులు మార్పులు-చేర్పులు చేసుకోవడానికి ఈ నెల 30వరకు అవకాశం ఉందన్నారు. బీమా అర్హతకు రైతు వయసు ఆధార్‌కార్డు ఆధారంగా మాత్రమే లెక్కించనున్నట్టు చెప్పారు. అర్హత గల రైతులు ఏఈవోకు పట్టాపాస్‌బుక్, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు, నమోదు పత్రం సమర్పించాలన్నారు.

### ప్రతిపాదన సరికాదు

వీర్నపల్లి, జూలై21: అంగన్‌వాడీ కేంద్రాలను ప్లే స్కూల్‌గా మార్చి మూడో తరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వం ప్రతిపాదన సరికాదని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతి జాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్‌గా మార్చాలనే ప్రతిపాదన ఆహ్వానిస్తున్నామన్నారు, ఎంపిక చేసిన పాఠశాలల్లో తరగతికి ఒక్క టీచర్‌తో పాటు ప్రధానోపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఉండేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. మూడో తరగతి వరకు అంగన్‌వాడీలకు అప్పగించడంపై ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతకే దోహద పడుతుందన్నారు. ప్రభుత్వం ఆ ప్రాతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

వేములవాడరూరల్: హన్మాజీపేటలో నక్కవాగు ఉధృతిని పరిశీలిస్తున్న ఎస్ఐ

బోయినపల్లి: స్తంభంపల్లి వద్ద వాహనాలను దారి మళ్లిస్తున్న ఎంపీడీవో

వీర్నపల్లి: మత్తడి దుంకుతున్న గర్జనపల్లి చెక్‌డ్యాం

# ముసురేసింది

- జిల్లా వ్యాప్తంగా రెండో రోజూ వర్షం
- ఉధృతంగా మూలవాగు ప్రవాహం
- కలెక్టరేట్‌లో హెల్ప్ లైన్ నంబర్ 9398684240 ఏర్పాటు

వేములవాడ: పట్టణంలోని మూలవాగులో మత్తడి దుంకుతున్న చెక్‌డ్యామ్

రాజన్న సిరిసిల్ల, జూలై 21 (నమస్తే తెలంగాణ): రెండు రోజులుగా వీడని ముసురుతో జనజీవనం స్తంభించింది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ముసురు పడింది. కొన్ని మండలాల్లో భారీ వర్షాలు పడడంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకురాలేదు. భారీ వర్షాలు కురుస్తున్నందున అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని అధికారుల హెచ్చరిస్తున్నారు. కోనరావుపేట, వీర్నపల్లి మండలాల్లో చెక్‌డ్యామ్‌లు మత్తళ్లు దుంకడంతో వేములవాడ మూలవాగు ఉధృతంగా పారుతున్నది. శ్రీ రాజరాజేశ్వర జలాశయంలోకి మూలవాగు ద్వారా 1870 క్యూసెక్కులు, ఇల్లంతకుంట మండలం అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి 25 క్యూసెక్కుల వరద వస్తున్నది. పలు మండలాల్లో చెక్‌డ్యామ్‌లు మత్తుళ్లు దుంకుతున్నాయి. కాగా, జిల్లా వ్యాప్తంగా 9.8మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చందర్తి మండలంలో 14.6 మిల్లీమీటర్లు, అత్యల్పంగా ఇల్లంతకుంట మండలంలో 6.9మిల్లీమీటర్లు నమోదైంది. రుద్రంగిలో 12.6, వేములవాడ రూరల్‌లో 13, బోయినపల్లిలో 9.6, వేములవాడలో 11.9, సిరిసిల్లలో 10.1, కోనరావుపేటలో 8.4, వీర్నపల్లిలో 9.2, ఎల్లారెడ్డిపేటలో 9.2, గంభీరావుపేటలో 7.3, ముస్తాబాద్‌లో 5.7, తంగళ్లపల్లిలో 9.4, ఇల్లంతకుంటలో 6.9మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

### మూలవాగుకు జలకళ

వేములవాడ, జూలై 21: మున్సిపల్ పరిధిలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మూలవాగు జలకళను సంతరించుకున్నది. పట్టణంలోని బతుకమ్మ తెప్పె వద్ద గల చెక్‌డ్యామ్ మత్తడి దుంకగా, తిప్పాపూర్ కోసం వేసిన మూలవాగులోని రహదారి కొట్టుకుపోయింది. మల్లారం ఫీడర్ చానల్ నుంచి గుడి చెరువులోకి కట్టు కాలువ ద్వారా వరద వస్తుండగా, న్యూ అర్బన్ కాలనీకి చెందిన చిన్నారులు ఉత్సాహంగా కాలువలో దిగి చేపలు పట్టారు. వేములవాడలో ఆరు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని గణాంకాధికారి రామకృష్ణ తెలిపారు.

### ఎస్సారార్‌కు ఇన్‌ఫ్లో

బోయినపల్లి, జూలై 21: శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి 1,870 క్యూసెక్కుల వరద చేరినట్టు ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 27.54 టీఎంసీలకు గానూ 5.663టీఎంసీలు నిల్వ ఉన్నట్టు వారు చెప్పారు. ప్రాజెక్టుకు 1,870 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 62క్యూసెక్కులు దిగువకు వదిలినట్లు వారు చెప్పారు.

### గర్జనపల్లి చెక్‌డ్యామ్‌కు మత్తడి

వీర్నపల్లి, జూలై21: ఎగువన కురిసిన వర్షాలతో శాంతినగర్ మూలవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. శాంతినగర్, గర్జనపల్లి చెక్‌డ్యామ్‌లు మత్తడి దుంకుతున్నాయి. నీరు వృథాగా దిగువకు పోకుండా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుచూపుతో చెక్‌డ్యామ్ నిర్మాణానికి చొరవ తీసుకున్నారు. నీటిని నిల్వ చేయడంతో మండువేసవిలో కూడా నీటి కొరత లేకుండా చెక్‌పెట్టారు. ఈ వానకాలంలో చెక్‌డ్యామ్‌లు నిండి మత్తడి దుంకడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి.. ఫొటోలు దిగారు.

### సహాయక చర్యలు ముమ్మరం

బోయినపల్లి, జూలై 21: వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడకుండా ఎంపీడీవో బీమా జయశీల ఆదివారం సహాయక చర్యలను ముమ్మరం చేశారు. లోతట్టు ప్రాంతాలు, ఇండ్లు కూలిపోయిన బాధితుల వివరాలను సేకరించాలని పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేశారు. బోయినపల్లి వాగు, స్తంభంపల్లిలోని గంజి వాగు హైలెవల్ వంతెన నిర్మాణంలో భాగంగా తాత్కాలిక మట్టి రోడ్డు, వంతెన రోడ్డు బీటలు వాలుతున్నందున ముసివేయించారు. బూరుగుపల్లిలోని ఎన్నంపల్లి కల్వర్టులో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. ఇక్కడ ఎంపీవో రవీందర్, జూనియర్ సహాయకుడు శ్రీనివాస్, కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

### అత్యవసరమైతేనే బయటికి రావాలి

వేములవాడ రూరల్, జూలై 21: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు రావాలని వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి సూచించారు. హన్మాజీపేట నక్కవాగు, మల్లారం కల్వర్టు రహదారి, ఫాజుల్‌నగర్ రహదారిని ఆదివారం ఆయన పరిశీలించారు. ఇప్పటికే హన్మాజీపేట నక్కవాగు, మల్లారం కల్వర్టు వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం నక్కవాగు ఉధృతిని పరిశీలించారు. అలాగే వేములవాడ రూరల్ మండలంలో 5.4 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. మల్లారం ఫీడర్ చానల్ వద్ద మూలవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది.

### వర్షానికి కూలిన ఇల్లు

కోనరావుపేట, జూలై 21: మామిడిపల్లిలో పాముగారి రమేశ్‌కు చెందిన పెంకుటిల్లు రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కూలిపోయింది. ఇంట్లోని సామగ్రి ధ్వంసమయ్యాయి. ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

### అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

కలెక్టరేట్, జూలై 21: జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా సూచించారు. ఆదివారం జిల్లా సమీకృత కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం హెల్ప్ లైన్ నంబర్‌ను ఏర్పాటు చేసినట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలెవరూ ఇండ్ల నుంచి బయటికి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ కల్వర్టులు, రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. చెరువులు, జలాశయాల నీటి మట్టాలను పర్యవేక్షిస్తూ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా సిరిసిల్ల పట్టణంలో లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ సహాయక చర్యల్లో పాల్గొనాలని సూచించారు. శిథిలమైన ఇండ్లు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన వెంటనే హెల్ప్ లైన్ నంబర్‌ను (9398684240) సంప్రదించాలని సూచించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డిపేట, జూలై 21: మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి డిగీ బీఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ(బీజడ్సీ), బీకాం(సీఏ) గ్రూపులల్లో ఖాళీల కోసం ఈ నెల చివరిలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అడ్వాన్స్ సప్లిమెంటరీలో ఉత్తీర్ణులైన వారు సైతం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

ఇల్లంతకుంట, జూలై 21: మండల కేంద్రంతోపాటు పెద్దలింగాపూర్ గ్రామంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పర్యటించనున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటలకు పెద్దలింగాపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరించిన తర్వాత మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తారని తెలిపారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వేములవాడ టౌన్: షిర్డీ సాయిబాబాకు అభిషేక పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్: షిర్డీ సాయిబాబాను దర్శించుకున్న అనంతరం ఏఎస్పీని సన్మానిస్తున్న సంస్థాన్ సభ్యులు

## ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

వేములవాడ టౌన్, జూలై 21: గురుపూర్ణిమ వేడుకలను ఆదివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. షిర్డీ సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్‌లో గల షిర్డీ సాయిబాబా ఆలయంలో ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు దాదాపు 300మంది భక్తులకు అన్నదానం చేశారు. జిల్లా షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ తరపున నటుడు కనపర్తి హనుమాన్, చిలుముల రమేశ్ బహూకరించిన బంగారు కంకణాన్ని సాయిసంస్థాన్ అధ్యక్షుడు వారాల దేవయ్య ఆది శ్రీనివాస్ చేతులమీదుగా అందుకున్నారు. వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, తదితరులు ఉన్నారు. కాగా, వేములవాడ పట్టణంలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి, మార్కండేయనగర్‌లో గల షిర్డీసాయిబాబా ఆలయం, భీమేశ్వరాలయం పక్కన గల శంకరమఠంలోని స్వామి, అమ్మవార్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. షిర్డీ సాయిబాబా ఆలయంలో ట్రస్ట్ సభ్యుడు వారాల దేవయ్య ఆధ్వర్యంలో విప్‌ను సన్మానించారు.

రుద్రంగి, జూలై 21: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఆలయ కమిటీ సభ్యులు తీగల శ్యామ్ రావు, అంగల మల్లేశం, ఎర్రం గంగనర్సయ్య, చెలుకల తిరుపతి, గట్ల ప్రకాశ్, పడాల శంకరయ్య పాల్గొన్నారు.

వేములవాడ రూరల్, జూలై 21: హన్మాజీపేటతో పాటు మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాయిబాబాను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. గురుపౌర్ణమి సందర్భంగా పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముస్తాబాద్, జూలై 21: మండల కేంద్రంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో రాజు గురుస్వామిని అయ్యప్ప భక్తులు గజమాలలు వేసి సన్మానించారు.

రుద్రంగి: సాయిబాబా ఆలయంలో స్వామివారి పల్లకీ సేవలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

## 'జూకంటి'కి దాశరథి అవార్డుపై హర్షం

ముస్తాబాద్, జూలై 21: ప్రముఖ కవి, రచయిత జూకంటి జగన్నాథం సేవలను గుర్తించి ప్రభుత్వం దాశరథి అవార్డుకు ఎంపిక చేయడంపై ప్రముఖ కవి విమర్శకుడు, బాలసాహితీవేత్త అవార్డు గ్రహీత గరిపెల్లి అశోక్, ప్రముఖ కవి మద్దికుంట లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం వారు మండల కేంద్రంలో అవార్డుకు ఎంపిక చేసిన కమిటీకి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జూకంటి జగన్నాథం సేవలను గుర్తించి దాశరథి కృష్ణమాచార్య జయంతిని పురస్కరించుకొని అవార్డుకు ఎంపిక చేయడం సంతోషకరమన్నారు.

## వివాహ వార్షికోత్సవానికి హాజరైన మాజీ గవర్నర్



రవీందర్‌రావు దంపతులను ఆశీర్వదిస్తున్న విద్యాసాగర్‌రావు

బోయినపల్లి, జూలై 21: కోరెంలో ప్రముఖ సీనియర్ వైద్యుడు చెన్నాడి రవీందర్‌రావు-అరుంధతి దంపతుల 50వ వివాహ వార్షికోత్సవానికి మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు-వినోద దంపతులు హాజరై వారిని ఆశీర్వదించారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్‌రావు, బీజేపీ నాయకుడు చెన్నాడి వికాస్ రావు, ఎన్‌పీడీసీఎల్ మాజీ సీఈ చెన్నాడి మధన్‌మోహన్‌రావు, ప్రముఖ కంటి వైద్య నిపుణుడు చెన్నాడి జగన్‌మోహన్‌రావు, కోరెం మాజీ సర్పంచ్ చెన్నాడి రాజ్యలక్ష్మి, బీఆర్ఎస్ నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, బీజేపీ సీనియర్ నేత క్యాతం తిరుపతిరెడ్డి, కోరెం సింగిల్‌విండో చైర్మన్ తీపిరెడ్డి కిషన్‌రెడ్డి, డైరెక్టర్లు ఎర్రగడ్డం స్వామిరెడ్డి, మొగిలిపాలెం నర్సయ్య, కోరెం మాజీ ఎంపీటీసీ దగ్గు మమత, నాయకులు కొమ్ముల ఆనంద్‌రెడ్డి, దగ్గు సృజన్‌రెడ్డి ఉన్నారు.

### మాజీ గవర్నర్‌కు సన్మానం

కోరెం గ్రామానికి విచ్చేసిన మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావును ఆదివారం గ్రామస్తులు సన్మానించారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్‌రావు, కోరెం సింగిల్‌విండో చైర్మన్ తీపిరెడ్డి కిషన్‌రెడ్డి, నాయకుడు క్యాతం తిరుపతిరెడ్డి ఉన్నారు.

## శాంతి భద్రతలు కాపాడాలి: ఎస్ఐ

వీర్నపల్లి, జూలై 21: మారుమూల గ్రామాల్లోని ప్రజలు శాంతి భద్రతలను కాపాడాలని ఎస్ఐ ఎల్లాగౌడ్ పిలుపునిచ్చారు. ఇటీవల బదిలీపై మండలానికి వచ్చిన ఆయన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చిన్నచిన్న విషయాలకు గొడవపడి కేసుల పాలై.. జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. అటవీ జంతువులను వేటాడటం, భూములను అక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దన్నారు. గంజాయి అమ్మినా.. సేవించినా చర్యలుంటాయని చెప్పారు.

## తులం బంగారం ఎప్పుడిస్తరు?

మాట్లాడుతున్న సురేందర్‌రావు

ముస్తాబాద్, జూలై 21: కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కు మాత్రమే ఇస్తున్నదని.. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం తులం బంగారం ఎప్పుడిస్తరో చెప్పాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఇటీవల ప్రభు త్వ విప్, వేములవాడ ఎమ్మెలే ఆది శ్రీనివాస్, నియోజకవర్గ కాంగ్రె స్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా 66 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. అయితే ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలన్నారు.

అపూర్వ సమ్మేళనంలో గురువులతో పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సిరిసిల్ల టౌన్, జూలై 21: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(వెంకంపేట) పూర్వ విద్యార్థులు (2011లో ఎస్సెస్సీ బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను సన్మానించి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఇక్కడ మున్సిపల్ కౌన్సిలర్ కల్లూరి రేణుక, ఉపాధ్యాయులు చిట్యాల ఆనందం, మేకల పావని, దాసరి ప్రభాకర్, డాక్టర్ జనపాల శంకరయ్య ఉన్నారు.

ముస్తాబాద్, జూలై 21: పోతుగల్ ఉన్నత పాఠశాలలోఆదివారం పూర్వ విద్యార్థుల (1984-85లో ఎస్సెస్సీ బ్యాచ్) సమ్మేళనం నిర్వహించారు. నాలుగు దశాబ్దాల తర్వాత చదివిన పాఠశాలలోనే వారంతా కలుసుకుని చిన్ననాటి బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గురుపౌర్ణమి సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి.. వారి ఆశీస్సులు తీసుకున్నారు.

## డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

ముస్తాబాద్, జూలై 21: విద్యార్థుల సౌకర్యార్థం మం డల కేంద్రంలో డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని చిం తోజి బాలయ్య ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డులతో నిరసన తెలిపారు. మండల కేంద్రంలో డిగ్రీ కాలేజీ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని, ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్నదని వాపోయా రు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి పోస్ట్‌కార్డు పంపి నిరసన తెలిపారు.

## సహకార సంఘాల్లో సగం మందికే మాఫీ

ముస్తాబాద్, జూలై 21: ముస్తాబాద్, పోతుగల్ సహకార సంఘాల్లో లక్ష లోపు 1,260మంది రైతులు రుణాలు తీసుకోగా, సగం మందికి కూడా మాఫీ కానట్టు తెలిసింది. రెండు సహకార సంఘాల్లో కలిపి 2,118మంది రైతులు పంటల సాగు కోసం ₹19.19కోట్ల రుణం తీసుకోగా, 696మందికే ప్రభుత్వం మాఫీ చేసింది. సదరు రైతుల ఖాతాలో ₹3.80 కోట్లు జమ చేసింది.

## త్వరలో 108అడుగుల ఆదిశంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠాపన

వేములవాడ టౌన్, జూలై 21: రాజన్న ఆలయ పరిసరాల్లో శ్రీ విశ్వగురుసేన ట్రస్ట్ ఆధ్వర్యంలో 108అడుగుల ఆదిశంకరాచార్యుల విగ్రహాన్ని త్వరలో ప్రతిష్ఠించనున్నట్టు ట్రస్ట్ నిర్వాహకుడు కే సీతారామాచార్యులు వెల్లడించారు. గురుపూజోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి భీమేశ్వరాలయం పక్కన గల శ్రీ శంకరమఠంలో శంకరా స్వామి వారికి, శారదా దేవికి ప్రత్యేక పూజలు చేశారు.

### సమస్యలు పరిష్కరించాలని వినతి

వేములవాడ రూరల్, జూలై 21: తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు డీఎస్సీ 2033 పాత పెన్షన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2003 పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. అలాగే తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరగా, విప్ సానుకూలంగా స్పందించారని చెప్పారు.

## ఎస్ఐని కలిసిన నాయకులు

ముస్తాబాద్, జూలై 21: ముస్తాబాద్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన గణేశ్‌ను ఆదివారం వివిధ సంఘాల నాయకులు